సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 147 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శుక్రవారం, 17 అక్టోబర్ 2025 | పేజీలు : 4



## డాక్టర్లు బాధ్యతగా పనిచేయాలి

- వైద్య శాఖ సమీక్షలో కలెక్టర్ రిజ్వాన్ బాషా

4



## జనగామ డీఏవో ఆఫీస్‌ను జప్తుచేయండి

- అధికారులకు జిల్లా కోర్టు ఆదేశం
- కాంట్రాక్టర్‌కు డబ్బు చెల్లింపుల్లో జాప్యమే కారణం
- మరో మూడు నెలలలు టైం అడిగిన అధికారులు

(మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి )

జనగామ జిల్లా వ్యవసాయ శాఖపై జనగామ కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఓ కాంట్రాక్టర్ కు గత 9 ఏళ్లుగా బిల్లులు ఇవ్వకుండా జాప్యం చేయడంతో సదదరు కాంట్రాక్టర్ కోర్టు మెట్లు ఎక్కాడు దీంతో శాఖ కార్యాలయ ఫర్నిచర్ జప్తు చేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. జనగామకు చెందిన ప్రైవేట్ ఇంజనీరింగ్, వెల్డింగ్ వర్క్స్ కంపెనీ యజమాని కత్తుల రాజిరెడ్డి వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు రాయితీ పరికరాల సరఫరా కోసం 2016-17లో కాంట్రాక్టు దక్కించుకున్నారు. కల్టివేటర్లు, ఫ్లవ్లు, రొటోవే టర్లు తదితర పరికరాలను తయారు చేసి జిల్లా వ్యవస్థాయ శాఖకు అందజేశారు. అయితే ఇందుకు సంబంధించిన బిల్లులు రూ.5.25 లక్షలు ఆయనకు రావాల్సి ఉంది. బిల్లుల చెల్లింపుల్లో జాప్యం చేయడంతో విసిగి వేసారిన సదరు యజమాని రాజిరెడ్డి 2022 డిసెంబర్‌లో కోర్టును ఆశ్రయించారు. విచారణ అనంతరం ఈ ఏడాది ఆగస్టు 5న చెల్లించాల్సిన బిల్లు రూ.5.25 లక్షలకు వడ్డీతో సహా రూ.13.19 లక్షలు చెల్లించాలని కోర్టు ఆదేశించింది. అయినా అధికారులు స్పందించకపోవడంతో కోర్టు అటాచ్‌మెంట్ వారెంట్ జారీ చేసి కార్యాలయ సామగ్రిని జప్తు చేసు కోవాలని సూచించింది. దీంతో గురువారం కోర్టు ఫీల్డ్ అసిస్టెంట్ పూల్‌చంద్ సమక్షంలో యజమాని కలెక్టరేట్‌లోని వ్యవసాయ శాఖ కార్యాలయానికి వచ్చారు. ఉదయం 11 గంటలకు వచ్చిన వారు 4 సాయంత్రం వరకు కార్యాలయంలోనే వేచి ఉన్నారు. ఇదిలా ఉంటే జిల్లా వ్యవసాయాధికారి అంబికాసోని, కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్ యజమానితో చర్చించి మూడు నెలల్లో బిల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిసింది.



## ముగ్గురు పిల్లలున్నా.. ఓకేనట..!

- స్థానిక ఎన్నికలకు కొత్త రూల్
- ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత
- తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం
- బీసీ రిజర్వేషన్లపై తొలగని ఉత్కంఠ

4





# ప్రజా ప్రభుత్వమే రైతులకు అండ

■ **మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్**



**జనగామ రూరల్, మన చౌరాస్తా :** కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. రైతులకు మద్దతు ధరలు పెంచడం తమ ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయమని పేర్కొన్నారు. గురువారం జనగామ మండలంలో వెంకిర్యాల, గానుగుపహాడ్, ఎర్ర గొల్ల పహాడ్, ఎర్ర కుంటతండా, వడ్లకొండ పెద్ద పహాడ్ గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జనగామ, చిటకోడూరు పీఏసీఎస్ చైర్మన్లు నిమ్మతి మహేందర్ రెడ్డి, చిర్ర శ్రీనివాస్ రెడ్డి, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు నామాల శ్రీనివాస్, పర్ష సిద్దేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి, ఏపీఎం శంకరయ్య, సీఈవో రామ్మోహన్, భాస్కర్ రెడ్డి, ఏఈవో ప్రవళిక, అనిల్, కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, శివరాత్రి కుమార్, జనార్ధన్ రెడ్డి, మిద్దెపక సిద్ధులు, ప్రభాకర్, గాజే అనిల్, జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాశ్ యాదవ్, ముక్కెర యాదగిరి, జడల మల్లేష్, దండెబోయిన ధర్మేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు రఘు గౌడ్, రాజు, అరవింద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే లక్ష్యం

**బచ్చనపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండలంలోని వివిధ గ్రామాల్లో ఐకేపి సెంటర్లతో పాటు పిఏసీఎస్ ధాన్యం కొనుగోలు సెంటర్లను చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యమని వరి కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరపాలని, రైతులను ఎవరైనా ఇబ్బందులు పెడితే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద తూకాలు, తేమ శాతం కొలిచే పరికరాలు సక్రమంగా పనిచేయాలని, చెల్లింపులు సమయానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలను సందర్శించిన డీఈవో

**చేర్యాల, మన చౌరాస్తా :** మండలంలోని గురిజకుంట ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల మరియు దొమ్మాట ప్రాథమిక పాఠశాలలను, జిల్లా విద్యాధికారి ఈ. శ్రీనివాస్ రెడ్డి సందర్శించడం జరిగింది. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఎఫ్ ఆర్ ఎస్.( ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం) లో ప్రతిరోజు 100 శాతం హాజరు తీసుకోవాల్సిందిగా, ప్రతి పాఠశాల ఉపాధ్యాయులు టీచర్ లెర్నింగ్ మెటీరియల్, ఉన్నత పాఠశాలలో IFP పానెల్ ను ఉపయోగిస్తూ పాఠ్య బోధన నిర్వహించాలని, అదేవిధంగా విద్యార్థులకు దారాళంగా చదవడం, రాయడం రావాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ,అదేవిధంగా మధ్యాహ్నం భోజనం సంబంధించి ప్రతి పాఠశాలలో కచ్చితంగా మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించాలన్నారు. డీఈవో వెంట సిఆర్పి జె.కనకరాజు ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి

**స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని, దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం నమిలిగొండ, స్టేషన్ పట్టణ పరిధిలోని శివునిపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్వహకులకు సూచించారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే ధాన్యం



అమ్ముకోవాలని, దళారుల వద్దకు వెళ్లి నష్ట పోవద్దని సూచించారు. మొదటి గ్రేడ్ రకం ధాన్యానికి రూ.2,389 ,రెండో రకానికి రూ.2,369ల మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నట్లు వివరించారు. ఈ సీజన్లో రైతులకు మద్దతు ధరతో పాటే బోనస్ డబ్బులు కూడా రైతుల ఖాతాలలో వారం రోజుల లోపలనే జమ కానున్నాయని అన్నారు. నమిలిగొండ గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అందుకు గ్రామస్తుల సహకారం అవసరమని అన్నారు. అలాగే స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభం అవుతాయాని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డివో, డిఆర్ డివో, తహసీల్దార్, ఎంపిడివో, ఏఈవో, డిపిఎం, ఎపిఎం, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా

**నర్మెట, మన చౌరాస్తా :** జనగామ జిల్లా తరిగొప్పులు, నర్మెట్ట మండలాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ.. రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# చెరువు కట్టలను కాపాడాలి

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** అయినాపూర్ (తపాస్పల్లి) రిజర్వాయర్ పెద్ద చెరువు కట్టపై కంపచెట్లును ఉపాధి హామీ ద్వారా తొలగించాలని గ్రామ ప్రజలు డిమాండ్. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి బాల్ నర్సయ్యకు, ఉపాదా హామీ ECబాల్ లింగం, రెవెన్యూ జిపిఓ నవీన్ ఉపాధి TA రమేష్ కు మెమోరండం సమర్పించారు. కొమురవెల్లి మండలం అయినా పూర్ గ్రామంలో ఈరోజు ఉపాధిపై గ్రామ సభ జరిగినది ఈ గ్రామ సభలో ప్రజల సమక్షంలో సిపిఎం మండల కమిటీ నాయకుడు తేలు ఇస్తారీ మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ప్రారంభం పనుల ఎంపిక జాబితా తయారు చేసుకునే క్రమంలో మొదటిగా గ్రామాల్లో రిజర్వాయర్ చెరువు కట్ట నిర్మాణ పెండింగ్ లో ఉన్నటువంటి రిజర్వాయర్ పై కంప చెట్లు వివిధ రకాల మురికి తుమ్మ చెట్లు విపరీతంగా పెరిగి ఉన్నాయి వాటి వలన కట్టలు తెగిపోయే ప్రమాదం మరియు పర్యాటక ప్రాంతంగా కొమురవెల్లి దేవాలయం పక్కనే ఉన్నటువంటి రిజర్వాయర్ ప్రజలు వస్తున్నటువంటి క్రమంలో కోతులు వాళ్లను గాయపరిచినటువంటి పరిస్థితి ఉన్నది కాబట్టి గ్రామాలలో ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి చెరువు కట్టలపై దృష్టి పెట్టి చెరువులు రిజర్వాయర్లు భవిష్యత్ తరాలకు అవసరం కాబట్టి వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నది కాబట్టి గత సుమారు నెల రోజుల క్రితం తపస్ పల్లి రిజర్వాయర్ ను ఇప్పుడు ఉన్నటువంటి కలెక్టర్ పరిశీలించిన క్రమంలో కూడా ఈ విషయాన్ని స్వయంగా కలెక్టర్ స్పందించారు.

విషయంపై స్పందించి ప్రజా ఉపయోగాలకు ఉపయోగపడే వనరుల కట్టలపై మొలిసిన తుమ్మ చెట్లను సర్కార్ తుమ్మ వివిధ రకాల చెట్లతో ఎర్ల ద్వారా రిజర్వాయర్ కట్ట లోపలికి పోయి ప్రమాదాలు పొంచి ఉంటాయి కాబట్టి తక్షణం స్పందించి కనీసం ఆ చెట్లను తొలగించే విధంగా ప్రభుత్వ అధికారులు చూడాలని కోరారు. ఈ సమస్యలు పరిష్కరించనిచో గ్రామ ప్రజలను ఏకం చేసి ప్రభుత్వంపై ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు ఈ మెమోరండ కార్యక్రమంలో గ్రామ సిపిఎం మండల నాయకులు ఉల్లం ల్లంపల్లి సాయిలు సిపిఎం గ్రామ కార్యదర్శి కానుగుల రాజు సున్నం యాదగిరి, ex వార్డ్ మెంబర్ కుక్కల అనిత గ్రామ ప్రజలు సున్నం నరసయ్య దేవదానం రాచకొండ భూమయ్య ఆలేరు బీరయ్య తేలు సత్యవ్వ ఘనబోయిన రేఖ జయవ్వ దీకొండ లాస్య తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలు షురూ

- దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన క్రీడాకారులు
- ప్రారంభోత్సవ వేడుకల్లో వరంగల్ ఎంపీ కావ్య






**హనుమకొండ, మన చౌరాస్తా :** హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో గురువారం 5వ నేషనల్ ఓపెన్ అండర్-23 అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడారంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ఖేలో ఇండియా-2026 క్రీడలను హైదరాబాద్‌లో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. 2036లో భారత్‌లో జరగనున్న ఒలింపిక్స్ క్రీడల్లో కొన్ని గేమ్స్ తెలంగాణలో నిర్వహించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియాన్ని క్రీడాకారులకు అనువుగా అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదం చేస్తాయని, క్రీడా స్ఫూర్తితో ప్రతి క్రీడాకారుడు పోటీల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 945 మంది మహిళా అథ్లెటిక్స్ పాల్గొంటుండగా, వారిలో 20 మంది తెలంగాణకు చెందినవారని ఎంపీ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ చైర్మన్ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, క్రీడా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రేపటి బీసీ బంద్‌కు అందరూ సహకరించాలి

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు శనివారం నాడు జరగనున్న బీసీ బందుకు వ్యాపార సంస్థలు విద్యా సంస్థలు బీసీ సంఘాల నాయకులు ప్రతి ఒక్కరు సహకరించాలని భీమదేవరపల్లి మండల బీసీ జేఏసీ పిలుపునిచ్చింది. ముల్కనూర్ లో సమావేశమైన బిసి జేఏసీ నాయకులు మాజీ జెడ్పిటిసి వంగర రవి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎలాగైతే సబండవర్గాలు ఐక్యంగా పోరాటం చేశాయో జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్ల సాధనకై పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు మండల సురేందర్, ఆదరి శ్రీనివాస్, ఆదరి రవీందర్, అప్పని బిక్షపతి, అలుగు సంపత్, సంజీవరెడ్డి,శ్రవణ్, మాచర్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆటో జాగృతి జిల్లా అధ్యక్షుడిగా సురేష్ నియామకం

**హుస్నాబాద్, మన చౌరాస్తా :** తెలంగాణ జాగృతి సిద్దిపేట జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడిగా అక్కన్నపేట మండలం జనగామ గ్రామానికి చెందిన గంపాల సురేష్ ను నియమించినట్లు గురువారం రోజున తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ తో కలిసి కల్వకుంట్ల కవితను మర్యాద పూర్వకంగా కలిసి పండ్ల బోకెను అందజేశారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ కల్వకుంట్ల కవిత నేతృత్వంలోని తెలంగాణ జాగృతి బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. త్వరలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హుస్నాబాద్ నియోజకవర్గం రానుందని తెలిపారు. కవితను కలిసి ధన్యవాదలు చెప్పిన వారిలో హుస్నాబాద్ జాగృతి నాయకులు లకవత్ వెంకటేష్ నాయక్, అడుగంట్ల మొగిలి తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఆహ్వానం

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**హనుమకొండ, మన చౌరాస్తా:** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని జిల్లా పరిధిలో గల ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లకు ఫొటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి, విద్యార్థులకు వ్యాసరచన పోటీలకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరిస్తూ ఈ నెల 21 నుంచి పలు కార్యక్రమాలను నిర్వహించబడుతాయని తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులతో పాటు, యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిల్మ్స్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో పోలీసుల ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన (03) ఫొటోలు, తక్కువ నిడివి (03 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈ నెల 25వ తేదీ లోపు జిల్లా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 x 8 సైజ్ ఫోటోలను పోలీస్ పిఆర్వోకు అందజేయాలన్నారు. మరిన్ని వివరాల కోసం 8712685050 నెంబర్ ద్వారా పీఆర్ఓ ను సంప్రదించాలన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శ్రమించి అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహించబోయే కార్యక్రమాలలో,పోటీలలో విద్యార్థులతో పాటు,ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలన్నింటినీ విజయవంతం చేయాల్సిందిగా వరంగల్ సీపీ పిలుపునిచ్చారు.




# మహిళా నాయకురాలిపై పోలీసులకు ఫిర్యాదు

**భీమదేవరపల్లి,మన చౌరాస్తా :** మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఇంస్టాగ్రామ్ ఫేస్బుక్లలో టిఆర్ఎస్ మహిళా నాయకురాలు చింతల గీతారెడ్డి అనుచిత వాక్యాలు చేసినందుకు ఆమెపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారంనాడు ముల్కనూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మహిళా మండల అధ్యక్షురాలు చిదురాల స్వరూప మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్కు ప్రజల్లో వస్తున్న ఆదరణ అదేవిధంగా చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే టిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు వాక్యాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షురాలు బొక్కల స్రవంతి,మహిళా నాయకులు కె సుహాసిని, శారద, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18న బీసీ బంద్

- అన్నివర్గాల ప్రజలు పాల్గొనాలి
- వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ వడ్లకొండ




**హనుమకొండ, మన చౌరాస్తా :** హన్మకొండ నక్కలగుట్ట కాకతీయ హరిత హోటల్‌లో ఈ నెల 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే బీసీ బంద్ విజయవంతం చేయాలని బంద్ పోస్టర్ ను బీసీ జేఏసీ ఆవిష్కరించింది. ఈ సందర్భంగా బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో విద్య, కార్పొరేట్ రంగాలు అన్ని అగ్రవర్ణాల గుప్పిట్లో ఉన్నాయిని, ఈ బంద్ ను విఫలం చెయ్యాలని కుట్రలు చేస్తున్నారని, బంద్ కు సహకరించకపోతే ఖబర్దార్ అని అన్నారు. ఈ నెల 18 న జరుగుతున్న బంద్ కు వరంగల్ ఉమ్మడి జిల్లాలోని విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు, పెట్రోల్ బంకులు, సినిమా హల్ లు, హోటల్, బస్సులు, ఆటోలు, షాపింగ్ మాల్ లు, ఇంకా మిగితా అన్ని సంస్థలు స్వచ్ఛందంగా బంద్ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఓబీసీ చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆర్డినెన్స్ తీసుకొచ్చిన ప్రభుత్వం దాన్ని కాపాడుకోవడం కోసం చేస్తున్న ప్రయత్నాలు హాస్యాస్పదంగా ఉన్నాయని అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కాపాడుకోలేని ప్రభుత్వం అసలు కులగణన ఎందుకు చేసిందని ప్రశ్నించారు. కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ బీసీ రిజర్వేషన్ విషయంలో నిర్లక్ష్యంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మరావు బీసీ జేఏసీ నాయకులు దొడ్డపల్లి రఘుపతి, దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, వైద్యం రాజగోపాల్, తమ్మేలా శోభరాణి, గడ్డం భాస్కర్, పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. సంగాని మల్లేశ్వర్, కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు మోహన్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లెపు సమ్మయ్య, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్, యాదవ్ సంఘం జిల్లా అధ్యక్షులు గిరిబోయిన రాజయ్య యాదవ్, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు నాగవెల్లి సురేష్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు సాంబరాజు అంకయ్య, గోపా జిల్లా అధ్యక్షులు కాకతీయ యూనివర్సిటీ ఈసీ మెంబర్ డా. చిర్ర రాజు గౌడ్, బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపల్లి సురేష్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి గోపి, అరేగంటి నాగరాజు, పాండవుల సురేష్, మాదం పద్మజదేవి, తెల్ల సుగుణ కిషోర్, తాడిశెట్టి క్రాంతి, దాడబోయిన శ్రీకాంత్ యాదవ్, గంగపురం వేణుమాధవ్, ఏరుకొండ పవన్ గౌడ్, గొట్టే మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## పహేల్గంలో బతుకమ్మ ఆట..

సమస్యాత్మక ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్‌లో పహేల్గంలో బాలాజీ టూర్ గ్రూప్ మహిళలు గురువారం బతుకమ్మ ఆడారు. వారిని, వారి కుటుంబ సభ్యులను తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఘనంగా సన్మానించారు .

# ముగ్గురు పిల్లలున్నా ఓకే..

- స్థానిక ఎన్నికలకు కొత్త రూల్
- ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత
- తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం



**హైదరాబాద్, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యంగా లోకల్ బాడీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల విషయంలో తెలంగాణ మంత్రి మండలి వెసుబాటు కల్పిస్తూ.. కీలక నిర్ణయం తీసుకుంది. లోకల్ బాడీ ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అనర్హులు అనే నిబంధన తొలగించాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు కేబినెట్ మీటింగ్ అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇక బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై సుప్రీం కోర్టు ఆర్డర్ కాపీ అందాక మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై అక్టోబర్ 23వ తేదీన నిర్వహించే కేబినెట్ సమావేశంలో నిర్ణయిస్తామన్నారు. అలాగే పలు సంస్థలకు భూ కేటాయింపులు జరిపేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రైతులకు మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు బోనస్ ఇచ్చేందుకు కేబినెట్ ఓకే చెప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు అవుతున్న సందర్భంగా విజయోత్సవాలకు ప్లాన్ చేసింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్. డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించాలని మంత్రి మండలి నిర్ణయించింది. ప్రజాపాలన ఉత్సవాలకు కేబినెట్ సబ్ కమిటీ కూడా ఏర్పాటు చేయనుంది. అలాగే, రాష్ట్రంలో మూడు కొత్త వ్యవసాయ కళాశాలలకు కేబినేట్ ఆమోదం తెలిపింది. నల్సార్ వర్సిటీలో నల్సార్ వర్సిటీకి అదనంగా 7 ఎకరాల భూమి కేటాయించిన రాష్ట్ర సర్కార్.. స్థానిక విద్యార్థులకు 50 శాతం సీట్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానించింది. భద్రాద్రి జిల్లా జూలూరుపాడులో ఏన్కూర్ మార్కెట్ యార్డ్‌కు భూ కేటాయింపులకు ఆమోదం లభించింది. రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. కేంద్రం కొనుగోలు చేసినా.. చేయకపోయినా మా ప్రభుత్వం కొనుగోలు చేయాలని తీర్మానించింది. ఇక హైదరాబాద్ మెట్రోకు సంబంధించి కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2ఏ, 2 బీ పొడిగింపుపై అధికారుల కమిటీ ఏర్పాటుకు నిర్ణయించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా ఉన్నతాధికారుల కమిటీ రిపోర్ట్ ఇవ్వాలని రాష్ట్ర కేబినెట్ ఆదేశించింది.

రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. 5,566 కి.మీ మేర ఆర్అండ్‌బీ రోడ్లను రూ.10,547 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ఆమోదం తెలిపారు. ఇక కృష్ణా - వికారాబాద్ రైలు మార్గం కోసం భూ సేకరణకు అయ్యే రూ.438 కోట్ల వ్యయం రాష్ట్రం భరించేందుకు ఆమోదం లభించింది. ఎలివేటెడ్ కారిడార్లకు సంబంధించి రక్షణశాఖ భూములకు ప్రత్యామ్నాయంగా 435.08 ఎకరాలు ఇవ్వాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది.




# రామప్ప ఖ్యాతిని చాటి చెప్పాలి

- రాష్ట్ర మంత్రి సీతక్క
- వరల్డ్ హెరిటేజ్ వలంటీర్ క్యాంప్ సందర్శన

**ములుగు, మన చౌరాస్తా :**

రామప్ప ఆలయ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) అన్నారు. గురువారం వెంకటాపూర్ మండలం పాలంపేటలోని హరిత కాటేజ్ లో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్ 25 వ శిక్షణలో భాగంగా తొమ్మిది రోజులుగా కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్, తెలంగాణ టూరిజం తెలంగాణ ప్రభుత్వం సహకారంతో నిర్వహిస్తున్న శిక్షణా శిబిరాన్ని మంత్రి సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క శిక్షణ తీసుకుంటున్న వలంటీర్లతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ... ఈ కార్యక్రమానికి రాష్ట్రం, విదేశాల నుండి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పాండురంగారావు మాట్లాడుతూ వరుసగా ఇది నాలుగవసారి వరల్డ్ హెరిటేజ్ క్యాంప్ రామప్పలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ మాట్లాడుతూ.. పర్యాటక రంగానికి, మేడారం జాతర అభివృద్ధి చెందడానికి మంత్రి సీతక్క ఎలా ప్రయత్నిస్తున్నారో వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వెంకట్ రెడ్డి ఎన్ఐటి, సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వైఎల్ శ్రీనివాస్, డాక్టర్ జి మహేష్, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు, డాక్టర్ కుసుమ సూర్యకిరణ్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్, వలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక ఆసరా అందించాలి

## జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి కావడానికి అధికారులందరూ క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పని చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. గురువారం క్యాంపు కార్యాలయం నుంచి హౌసింగ్ పీడీ, మండల స్పెషల్ అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఇంజనీరింగ్ అధికారులతో గూగుల్ మీటింగ్ ద్వారా కలెక్టర్ మాట్లాడారు. దశలవారీగా జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన ఫొటోలు, పురోగతి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. బిల్లులు ఆలస్యం కాకుండా లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు సమయానికి జమవ్వేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో మరుగుదొడ్ల నిర్మాణానికి కూడా వెంటనే మంజూరు ఇవ్వాలన్నారు. డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘ సభ్యులకు బ్రిక్స్, సిమెంట్, సెంట్రింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు రుణాలను అందించాలన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద గుర్తించిన అర్హులైన లబ్ధిదారుల జాబితాను గ్రామస్థాయిలో మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి ధ్రువీకరించాలని అధికారులను ఆదేశించారు.

### డాక్టర్లు బాధ్యగతా పనిచేయాలి

ప్రభుత్వ ఆసుపత్రుల మీద ప్రజలకు ఎంతో నమ్మకం ఉంటుందని, దాన్ని కాపాడుకునే విధంగా వైద్య అధికారులు సేవాలాందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. వైద్య సేవలకు సంబంధించిన వివిధ అంశాల మీద పీహెచ్‌సీ ల వారీగా జిల్లా వైద్య అధికారి మల్లికార్జున్‌రావుతో కలిసి కలెక్టర్ అన్ని పీహెచ్‌సీల మెడికల్ అధికారులు, సూపరవైజర్ లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని వైద్య సేవల విషయం లో మెడికల్ అధికారులు బాధ్యత యుతంగా పని చేయాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రి లకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య పరికరాలు, యంత్రాలు ఉన్నాయన్నారు. అందుకు తగ్గట్టుగా సేవలు ఉండాన్నారు.

### పత్తిని సీసీఐకే విక్రయించండి

పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని, మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు మీద అదనపు కలెక్టర్ బెన్షలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మార్కెటింగ్, వ్యవసాయ, ఫైర్, విద్యుత్, జీన్నింగ్ మిల్ యాజమాన్యం వారితో గురువారం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా లో మొత్తం 1,26,119.35 ఎకరాల్లో పత్తి సాగు అయ్యిందని, 1,38,731.285 టన్నుల పత్తి ఉత్పత్తి వస్తుందని అంచనా వేశారన్నారు. జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సబిత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ఝాన్సీ, గణేష్, ట్రాన్స్ పోర్ట్, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుంచి కాటన్ పర్చేసింగ్ అధికారులు నర్సిరెడ్డి, తిరుపతి రెడ్డి, జనగామ, స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కార్యదర్శులు జీవన్ కుమార్, భాస్కర్ పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు




**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** స్టేషన్ ఘనపూర్ గురువారం పట్టణ కేంద్రంలోని సబ్ డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో ఘనపూర్ టౌన్, శివునిపల్లి సెక్షన్ల విద్యుత్ సిబ్బందితో సమీక్షా సమావేశం డిఈ ఆపరేషన్ ఘనపూర్ టిజిఎన్పిడిసిఎల్ ఎలిశెట్టి రాంబాబు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని అందుకు సిబ్బందిని అప్రమత్తం చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ పి.రణధీర్ రెడ్డి, ఏఈలు పి.శంకర్, శివ కుమార్, సబ్ ఇంజనీర్ పి.సాధన, బి.హరిత, ఫోర్మెన్ ఎడ్ల రాజేందర్, పెద్దిరెడ్డి, కాల్రామ్, వాసం శ్రీధర్, గబ్బెట సుధాకర్, అల్లం సదన్, అన్వర్ పాషా, నాగరాజు, కుంబం రాము, అల్లావుల రాము, అశోక్, గుర్రం రాజు, సురేష్ పాల్గొన్నారు.